ప్రజాశక్తి
శనివారం 26 అక్టోబర్ 2024
5 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి -నెల్లూరు: వసుజ్యోతి చారిటబుల్ ట్రస్ట్, పి. హెచ్.పి అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం, బుజబుజ నెల్లూరు, నాగమ్మ కాలనీలోని స్వర్ణదీపం చారిటబుల్ ట్రస్ట్ వృద్ధుల ఆశ్రమం లోని వృద్ధులకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డ్యూటీస్ సేవా సంస్థ అధ్యక్షులు నూనె వెంగయ్య పాల్గొని మాట్లాడుతూ సమాజసేవ కార్యక్రమాలలో వసుజ్యోతి చారిటబుల్ ట్రస్టు అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయ మన్నారు. పేదలు, అనాథలు, నిరాశ్రయులను ప్రతి ఒక్కరూ ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. .కార్యక్రమంలో వసుజ్యోతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జె.వసుంధర, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, పి. హెచ్.పి జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, విశ్రాంతి ఎఎస్ఐ మహబూబ్ బాషా, ఫోటోగ్రాఫర్ రవి, విజయ సారధి పాల్గొన్నారు.




సకుకులు అందజేస్తున్న దృశ్యం

నెల్లూరు'రింగ్‌రోడ్డు'సాగేనా..!

◆ భారీగా పెరిగిన ట్రాపిక్
◆ 20ఏళ్లుగా కాగితాలకే పరిమితం
◆ నగరీకరణ వేగవంతం

రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతోన్న నగరాల్లో నెల్లూరు ఒకటి. కృష్ణపట్నం పోర్టు, థర్మల్ ప్రాజెక్టులు, ఆయిల్ ఇతర పరిశ్రమలతోపాటు, గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు నెల్లూరుకు వలసలు రావడం ఎక్కువయ్యారు. గత ఐదేళ్ల కాలంలో నగరంలో జనాభా భారీగా పెరిగింది. అధికారిక లెక్కల ప్రకారం 8 లక్షలు జనాభా ఉందని చెబుతున్నా కనీసం 12 లక్షల వరకు ఉంటుందని అంచనా. ఇదే క్రమంలో ట్రాఫిక్ భారీగా పెరిగిపోయింది. ఉదయం, సాయంత్రం వాహనాల రాకపోకలతో ఎక్కడికక్కడే ట్రాఫిక్ నిలిచిపోతోంది. అన్ని దారులు కిటకిట లాడుతున్నాయి. నగర శివారు ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందు తున్నాయి. ఇలాంటి పరిస్థితిలో మరో ఐదేళ్ల తరువాత నగర రూపు రేఖలే మారిపోనున్నాయి. ఈ క్రమంలో నగరానికి రింగ్‌రోడ్డు అవసరం ఉంది. 20 ఏళ్ల నుంచి కాగితాలకే పరిమిత మైంది. ఇది ఎప్పుడు కార్యరూ పం దాల్చుతుందా అని నగర ప్రజలు



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరం రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ప్రముఖంగా ఉంది. మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌గా మార్పు తరువాత నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. పార్కులు, రోడ్డు, మంచినీరు, డ్రెయి నేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. శివారు ప్రాంతాల్లో మరికొంత అభివృద్ధి జరగాల్సి ఉంది. ఒకప్పుడు పెన్నా వారిది, పెన్నా నది మీదుగా సంతపేట, వినాయక థియేటర్, ఏసి సెంటర్ , గాంధీబొమ్మ, విఆర్‌సి, ఆర్‌టిసి, కెవిఆర్ మీదుగా అయ్యప్పగుడి వరకు ట్రంకురోడ్డు ఉండేది. అప్పటి అవసరాలు ఆరోడ్డును వినియోగించుకున్నారు. కలకత్తా- చెన్నయ్ జాతీయ రహదారి నెల్లూరు సిటీ మీదుగా వెళుతుండడంతో ప్రాధాన్యత పెరిగింది. ప్రజల అవసరాల రీత్యా నెల్లూరు నగరంలో రోడ్డు విస్తరణ ఇటీవల కాలంలో జరిగింది. నెల్లూరు- పొదలకూరు రోడ్డు, నెల్లూరు - బుచ్చిరెడ్డిపాళె రోడ్డు, నెల్లూరు - కడప ముంబాయి జాతీయ రహదారి, తూర్పు వైపు నెల్లూరు - మైపాడు, నెల్లూరు- కొత్తకోడూరు రోడ్డు నాలుగు రహదారుల రోడ్డుగా విస్తరించాయి. ట్రాఫిక్ భారీగా పెరగడంతో ప్రస్తునానికి ఈ ప్రాంతాల్లో రోడ్డు సరిపోతున్నాయి. నెల్లూరు నగరంలో ఆత్మకూరు బస్టాండ్ నుంచి మాగుంట లేవుట్, భక్తవత్సలనగర్, అయ్యప్పగుడి వరకు మినీ బైపాస్‌రోడ్డు ఉంది. ఇవి ప్రస్తుత అవసరాలకే సరిపోవడం లేదు. ట్రంకురోడ్డు, మినీ బైపాస్ రోడ్డు, ఉదయం, సాయంత్రం భారీగా రద్దీ అవుతోంది వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. 2001లో చెన్నయ్ -కలకత్తా నూతన జాతీయ రహదారి ఏర్పాటు చేశారు. కొంత దూరం దీనిని ఉపయో గించుకుంటున్నారు. ప్రస్తుతం ఆ జాతీయ రహదారి రద్దీగా మారుతోంది.

భారీగా పెరిగిన ట్రాఫిక్..!

నెల్లూరు నగర జనాభాతోపాటు ప్రతి రోజూ బయట నుంచి నగరానికి వచ్చే వారి సంఖ్య గణనీయంగా పెరిగిపోయింది. పెద్ద షాపింగ్ మాల్స్, బ్రాండెడ్ షాపులు, విస్తరిం చాయి. ఇదే సమయంలో నగరం పరిధిలో ఆటోలు సంఖ్య పెరిగాయి. ప్రతి ఇంట్లో ఒకటో, రెండు స్కూటర్లు ఉంటున్నాయి.ఓ మోస్తరు ఆర్థిక స్తోమత ఉన్న వారు ముగ్గురిలో ఒక్కరు కారు వినియోగిస్తున్నారు. ఫైనాన్స్ వ్యాపారం పెరిగిన తరువాత అవసరం ఉన్నా లేకుండా వాహనాలు తీసుకొని తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో నగరం ట్రాఫిక్‌తో ఇబ్బందులు పడుతోంది. ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యార్థుల స్కూళ్లు, ఆఫీసు, ఇతర పనులకు వెళ్లేవారికి కిటకిటాలాతోంది. సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకు ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు ట్రాఫిక్ అనేక ఇబ్బందులు పడుతున్నారు. మరి కొంత సమయం గడిస్తే పరిస్థితి మరీ దారుణంగా మారుతోంది. భవిష్యత్తు అవసరాలకు ప్రభుత్వం పాలకులు గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు..

నగరానికి రింగ్‌రోడ్డు ఎప్పుడు..?

నగరం రోజు రోజుకు పెరుగుతోంది. 20ఏళ్ల క్రితమే నగరం నుంచి 10 కిలో మీటర్లు దూరంలో రింగ్‌రోడ్డు ఏర్పాటు చేస్తామనే ప్రతిపాదన లున్నాయి. ఇవి కేవలం కాగితాలకే పరిమిత మయ్యాయి. ఆప్పట్లో ఆనం వివేకానందరెడ్డి , అటు తరువాత కొందరు నేతలు ఈ అంశాన్ని ప్రస్తావిం చారు. కోవూరు, గొలగమూడి, దొంతాలి, బుచ్చిరెడ్డిపాళెం, తదితర ప్రాంతాలను కలుపుతూ రింగ్‌రోడ్డు నిర్మాణం సాగితే వాహనాల రద్దీ తగ్గడంతో పాటు, నగరంలోని ట్రాఫిక్ ఇబ్బం దులు కొంత తగ్గుతాయి. నూతన ప్రభుత్వమై నా రింగ్‌రోడ్డు విషయంలో ప్రత్యేక శ్రద్ధపెడితే ప్రజలు ట్రాఫిక్ కష్టాలను నుంచి బయటపడే అవకాశం ఉంది. ప్రభుత్వం ఆదిశగా కృషిచేయాలని కోరుతున్నారు.



ట్రాఫిక్ ఉన్న దృశ్యం

జాబ్ మేళాలో 34 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-కందుకూరు: ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్,సీడాప్ సంయుక్తగా శుక్రవారం కందుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం జాబ్ మేళా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కె. మస్తానయ్య మాట్లాడుతూ ఉన్నత విద్య ను పూర్తిచేసుకున్న విద్యార్థులు ఉన్న అవకాశాలను వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.జాబ్ మేళాకు 71 మంది హాజరు కాగా 34 మంది వివిధ సంస్థల్లో ఉద్యోగం సాధించారని తెలిపారు. కార్యక్రమం లో జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఆఫీస్ నుండి మిని ,సీడాప్ నుండి శ్రీ నివాస్ రావు పాల్గొన్నారు. ఉద్యోగాలు సాధించిన యువతి,యువ కులకు స్కిల్ డెవలప్మెంట్ అధికారి అబ్దుల్ ఖయూమ్ అభినందనలు తెలిపారు.



స్కాట్ విభాగాన్ని ప్రారంభిస్తున్న హెచ్‌ఎం

విద్యార్థుల్లో సేవాభావం దేశభక్తిని పెంపొందిస్తుంది..

ప్రజాశక్తి-లింగసముద్రం: పాఠశాల విద్యార్థుల్లో సేవాభావం, దేశభక్తి పెంపొందించడానికి స్కౌట్ విభాగం ఎంతో బాగా పనిచేస్తుందని ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు అన్నారు. మండల కేంద్రమైన లింగసముద్రంలోని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కౌట్ విభాగాన్ని శుక్రవారం ఆయన ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు మాట్లాడుతూ భారత స్కౌట్స్ విభాగం జాతీయ విపత్తులు సంభవించినప్పుడు ప్రజలకు అనేక విధాలుగా సేవలందిస్తూ తోడ్పడుతున్నారని కొనియాడారు. అదేవిధంగా మన పాఠశాల విద్యార్థులు కూడా అనేక సేవా కార్యక్రమాల్లో క్రమశిక్షణ తో పాల్గొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్కౌట్స్ విభాగానికి నాయకత్వం వహిస్తున్న ఉపాధ్యాయులు డి.మధుసూదన్ రావు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రమేష్ గారు పాఠశాల మొదటి సహాయకులు ఎం.కొండయ్య గారు ఇంకా పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. 30 మంది విద్యార్థులు తో స్కౌట్ విభాగాన్ని ప్రారంభించారు.

జమిలీ ఎన్నికలను వ్యతిరేకించండి

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు: జమిలీ ఎన్నికలను వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ డిమాండ్ చేశారు. సిపిఎం నెల్లూరు రూరల్ మండల 6వ మహాసభలు నెల్లూరు రూరల్ మండలంలోని దేవరపాలెం గ్రామంలో శుక్రవారం జరిగింది.తొలుత సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ ముత్యాల నాగయ్య జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సిపిఎం ఆల్ ఇండియా కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి, నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ జక్కా వెంకయ్య, పాదర్తి మస్తానయ్యల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించేలా రాష్ట్రాల హక్కులను హరించేలా జమిలీ ఎన్నికలను నిర్వహించాలని చూస్తుందన్నారు. దానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వంత పాడటం వింతగా ఉందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నెల్లూరు రూరల్ మండలంలో గతం నుంచి మనం అన్ని గ్రామాలలో పార్టీని నిర్మించి మండల పరిషత్ ఎన్నికలలో మండలంలోని ఎంపీటీసీలను గెలుచుకొని మండలపరిషత్ అధ్యక్షులుగా గెలిచి అనేక పనులను చేయగలిగామన్నారు. ఇప్పుడు ఏర్పడబోయే నూతన మండల కమిటీ గత వైభవాన్ని తీసుకొని రావాల్సిన అవసరం మనపై ఉందన్నారు.ఆ దిశగా అందరూ పనిచేయాలన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, సీని యర్ నాయకులు పొట్టే పాలెం చంద్రమౌళిలు సందేశం ఇచ్చారు.మహాసభలో 11 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన మండల కార్యద ర్శిగా పూడిపర్తి జనార్ధన్‌ను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులుగా ఎడవల్లి రమణయ్య, ఎగ్గోలు భాస్కర్, అట్లా అనిల్, జానా లక్ష్మీ ప్రసాద్, పర్చూరు ప్రభాకర్, పాదర్తి మస్తానయ్య, గుంటి నాగరాజు, గంప సుధీర్, ఎంవి రమణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. డిసెంబర్‌లో జరుగుతున్న జిల్లా మహాసభకు ఎనిమిది మంది ప్రతినిధులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, అల్లాడి గోపాల్, గండవరపు శేషయ్య, మండల కమిటీ సభ్యులు పల్లవరపు చెంచయ్య, శ్రీపతి వెంకయ్య, ముత్యాల నాగయ్య, బాలు, ఆదిశేషయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, ఎస్ కే అబ్దుల్లా, విరువూరు వెంకటరమణయ్య, దువ్వూరు వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



మండల కార్యదర్శి పి.జనార్ధన్

క్రీడాకారులకు సౌకర్యాలు కల్పిస్తాం

ప్రజాశక్తి-కందుకూరు: 9వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ గేమ్స్ -2024లో రెండవ బహుమతి సాధించిన కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఎం రాజశేఖర్ ను ఎస్‌పి కృష్ణ కాంత్ శుక్రవారం అభినందించారు.రైతు కుటుంబంలో జన్మించిన మస్తాన్ రెడ్డి కుమారుడు రాజశేఖర్ కు పెన్ కాక్ సిలాట్ విభాగంలో రెండవ స్థానం సాధించిన సందర్భంగా సిల్వర్ మెడల్, సర్టిఫికెట్, రెండు లక్షల నగదు, రెండు ఇంక్రిమెంట్లు ఎస్‌పి అందజేశారు. ఇంతకుముందు ఆంధ్రప్రదేశ్ డిజిపి రాజశేఖర్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్‌పి కృష్ణకాంత్ మాట్లాడుతూ జూన్ 24 నుండి 30 వరకు అస్సాం పోలీస్ ఆధ్వర్యంలో గౌతమిలో తొమ్మిదవ ఆల్ ఇండియా పోలీస్ జూటోకస్టర్ గేమ్స్ -2024 దేశవ్యాప్తంగా పోలీసులకు నిర్వహించిన పోలీస్ గేమ్స్ నందు కందుకూరు రూరల్ హెడ్ కానిస్టేబుల్ ఎం రాజశేఖర్ కు సిల్వర్ మెడల్ రావడం నెల్లూరు జిల్లా పోలీస్ వారికి ఎంతో గర్వకారణం అన్నారు. ఆంధ్రప్రదేశ్ కి మొత్తం తొమ్మిది పథకాలు రాగా అందులో మూడు నెల్లూరు జిల్లా పోలీస్ కు రావటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలను సాధించి నెల్లూరు జిల్లా పోలీసు వారి కీర్తి ప్రతిష్టలు రాష్ట్ర వ్యాప్తంగా ఇనుముడింప చేయాలన్నారు.



రాజశేఖర్‌ని అభినందిస్తున్న ఎస్‌పి

ఇళ్ల మధ్య మద్యం షాపులు రద్దు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు: నగరంలో ఇళ్ల,గుడి, బడుల మధ్య మద్యం షాపులు ఏర్పాటు చేయకుండా జిల్లా అధికారుల చర్యలు తీసుకోవాలని సిపిఎం నగర కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్ లో సిపిఎం నగర కమిటీ విలేకరుల సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ మస్తాన్ బీ, జి.నాగేశ్వరరావు, ఆర్. శ్రీనివాసులు మీడియాతో మాట్లా డుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం నూతన మద్యం పాలసీ పేరుతో జిల్లాలో సుమారు 182 మద్యం దుకాణాలు ఏర్పాటు చేసేందుకు అనుమతులు మంజూరు చేసిందన్నారు. ఈ మద్యం దుకాణాలు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్నప్పటికీ జిల్లా అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరించడం శోచనీయమన్నారు. మహిళలు రోడ్ల మీదకు వచ్చి ఇళ్ల మధ్యలో మద్యం దుకాణాలు ఏర్పాటుకు వ్యతిరేకంగా నిరసనలు చేస్తుంటే జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. మద్యం దుకాణం యజమానులకు పోలీస్ రక్షణ కల్పించడం, నిరసన చేసే వారిపై బెదిరింపు చర్యలకు పాల్పడడం ఎంతవరకు న్యాయమన్నారు. నేడు గాంధీ బొమ్మ నుంచి నిర్వహించ తలపెట్టిన ర్యాలీ ని ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు పి. సూర్య నారాయణ, నగర కమిటీ సభ్యులు కె. పద్మ, ఎన్.వి. సుబ్బమ్మ, బీపీ నరసింహ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కత్తి శ్రీనివాసులు

పొగాకు సాగుపై రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-కందుకూరు: పొగాకు వేలం కేంద్రం పరిధిలోని పొన్నలూరు గ్రామంలో నారు మళ్ల యాజమాన్యం పొగ నాట్లు విడుపులు, అంతర్ సేద్యం, నీటి యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ,ఎరువుల యాజ మాన్యం ల పై రైతులకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు వేలం నిర్వహణ అధికారి కిరణ్ మాట్లాడుతూ రైతు సోదరులు పొగాకు బోర్డు అనుమతి ఇచ్చిన మేరకే పంట పండించాలని అనది కార బ్యారన్ లు నిర్మాణం చేపట్ట వద్దని తెలిపారు. అలా చేస్తే చట్ట ప్రకారం నేరం అని తెలిపారు. నారుమళ్లలో విపరీతంగా మందులు వాడకూడదని చెప్పారు.కార్యక్రమంలో అవినాష్ , ఐటిసి సిడిఎం ఉన్నం శ్రీనివాస్,బోర్డు సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.



బాలల సంరక్షణకు సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు: రాజ్యాంగ వ్యవస్థలో ఉన్న అన్ని చట్టాలను సమర్థ వంతంగా అమలుచేసి జిల్లాలో బాలల సంరక్షణకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయా లని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ బి పద్మావతి సూచించారు. శుక్రవారం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జిల్లాలో బాలల సంరక్షణకు చేపడుతున్న వివిధ కార్యక్రమాల పురోగతిపై మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో కమిషన్ చైర్‌పర్సన్ పద్మావతి సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ చిన్నారుల మానసిక, శారీరక ఎదుగు దలతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యాచరణతో పనిచేస్తున్నట్లు చెప్పారు. బాలల సంరక్షణే లక్ష్యంగా అనేక వ్యవస్థలు పనిచేస్తున్నాయన్న చైర్‌పర్సన్ అన్ని వ్యవస్థలు కూడా బాల కార్మిక వ్యవస్థను నిర్మూలన, బాలల అపహరణ, బాలికల అత్యాచారాలు వంటి అమానవీయ సంఘటనలు జరగకుండా సమర్ధవంతం గా, బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. బాలకార్మికుల నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో సుమారు 60మంది బాలలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించినట్లు చెప్పారు.. సమావేశంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డ్కెరెక్టర్ హేనాసుజన్, జిల్లా కార్మికశాఖ ఉపకమిషనర్ వెంకటేశ్వరరావు, జిల్లా బాలల సంరక్షణ అధికారి సురేష్, బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మాధవి, సమత, ఐసిడిఎస్ వివిధ విభాగాల అధికారులు, బాలల సంరక్షణ కేంద్రాలు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పద్మావతి

తక్కువ ఖర్చుతోనే మోకాలి మార్పిడి ఆపరేషన్లు

ప్రజాశక్తి -నెల్లూరు : అతి తక్కువ ఖర్చుతోనే రోబోటిక్ సహాయంతో మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలను నిర్వహిస్తున్నట్లు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు వెల్లడించారు. రోబోటిక్ మోకాలి మార్పిడి ఆపరేషన్లు చేయించుకునే వారికి దానికి అవసరమైన పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. హాస్పిటల్ లో శుక్రవారం పత్రికా విలేకరుల సమావేశంలో అపోలో హాస్పిటల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరాం సతీష్, ఆర్థోపెడిక్ సీనియర్ సర్జన్లు డాక్టర్ వివేకానంద రెడ్డి, డాక్టర్ శశిధర్ రెడ్డి ప్రసంగించారు. రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలను విజయవంతంగా చేయడంలో అపోలో హాస్పిటల్ అగ్రగామిగా ముందుకు వెళుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే అపోలో హాస్పిటల్ లో రోబోటిక్ సాయంతో మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రోబోటిక్ సాయంతో చేసే శస్త్ర చికిత్సలు 100 శాతం ఖచ్చితత్వంగా ఉంటాయన్నారు. అతి తక్కువ రక్త స్రావంతో పాటూ శస్త్ర చికిత్సకు సంభందించిన మచ్చలు కూడా ఉండవన్నారు. శస్త్ర చికిత్స తర్వాత నొప్పి కూడా చాలా తక్కువగా ఉంటుందని, వేగంగా కోలుకోవచ్చునని చెప్పారు. శస్త్ర చికిత్స తర్వాత హాస్పిటల్ లో ఎక్కువ రోజులు కూడా ఉండాల్సిన అవసరం లేదని వైద్యులు వెల్లడించారు. రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స 100 శాతం సురక్షితమని, అపోలో హాస్పిటల్ లో అందుబాటులో ఉన్న ఈ శస్త్ర చికిత్సలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.సమావేశంలో వారితో పాటు ఆసుపత్రి యూనిట్ హెడ్ బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్లు

ఉపాధ్యాయుడిపై ఫిర్యాదు

ప్రజాశక్తి-గుడ్లూరు రూరల్: మండలంలోని పొట్లూరు గ్రామంలో టీచర్ కె. శ్రీనివాసరావు అదే పాఠశాలలో చదువుతున్న ముగ్గురు పిల్లల్ని కొట్టాడని స్థానిక పొట్లూరు విద్యార్థి తల్లిదండ్రులు ఇచ్చిన కంప్లైంట్‌కి అధికారులు స్పందించారు.శుక్రవారం ఎంఇఒ కె.నాగేశ్వరరావు, ఎంఇఒ2 గోవర్ధన్, ఎంపీడీఓ వై వెంకటేశ్వర్లు టీచర్ కె శ్రీనివాసరావును విచారించారు.పేరెంట్స్,స్టూడెంట్స్ ముగ్గురిని విచారించి వివరణ లిఖిత పూర్వకంగా తీసుకోవడం జరిగింది.ఇంకోసారి ఇలాంటి జరగకుండా చూసుకోవాలని తెలియపరిచారు. మధ్యాహ్నం కావడంతో ఎంఇఒలు ఇద్దరు పాఠశాల తనిఖీల్లో భాగంగా స్టూడెంట్స్ తో కలసి వారితో ముచ్చటిస్తూ మధ్యాహ్నం భోజనం చేశారు.ఆకుకూర పప్పు, చిక్కీ, కోడిగుడ్డు భోజనం బాగుందని సంతృప్తి చెందారు.

అర్చక పురోహిత సంఘం అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కందుకూరు: అర్చక పురోహిత సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన వాకాని శేషాచార్యులు అన్నారు.గురువారం అర్చక పురోహిత సంఘం అధ్యక్ష ఎన్నిక మంచి రాజు మురళి, ఇప్పగుంట వెంకట నాగరాజు అధ్యక్షతన ఏకగ్రీవంగా నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలో అధ్యక్షునిగా వాకాని శేషాచార్యులు, వైస్ ప్రెసిడెంట్ గా సోలా రాజశేఖర్, సెక్రెటరీగా గణపతిరాజు నాగరాజు, జనరల్ సెక్రెటరీగా వాకాని హేమంత్ కుమార్, కోశాధికారిగా పిన్నం రాజు వేణుగోపాల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు వాకాని శేషాచార్యులు మాట్లాడుతూ తనని అర్చక పురోహిత సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మంచిరాజు మురళీమోహన్ కు, ఇప్పగుంట వెంకట నాగరాజారావుకు, తోటి అర్చకులకు ధన్యవాదాలు తెలిపారు.

లావణ్య ఫైర్ వర్క్స్ ప్రారంభం

ప్రజాశక్తి - కందుకూరు. :కందుకూరు సమీపంలోని కాకుటూరు గ్రామ పరిధిలో శుక్రవారం నూతనంగా ఏర్పాటుచేసిన లావణ్య ఫైర్ వర్క్స్ టపాసుల గోడౌన్ ను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. టపాసుల గోడౌన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి కి నిర్వహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు టపాసుల గోడౌన్ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నివాసాలు, జనావాసాల మధ్యలో టపాసుల గోడౌన్ పెట్టకూడదన్న నిబంధనలను తు.చ తప్పకుండా పాటించిన లావణ్య ఫైర్ వర్క్స్ నిర్వాహకుడు తల్లపనేని శివకృష్ణను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో దామా మల్లేశ్వరరావు, పిడికిటి వెంకటేశ్వర్లు, తల్లపనేని వెంకటేశ్వర్లు,(ఎల్ఐసి) దామా వెంకటేశ్వర్లు, కుంచాల నాగరాజు, సురేంద్ర, సయ్యద్ ముస్తాక్, చేవూరి దుర్గాప్రసాద్, షేక్ నజీర్, పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కందుకూరు: సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య నగర్ నివాస ప్రాంత సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావుకి శుక్రవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్సే గౌస్ సిపిఎం పట్టణ కమిటీ నాయకులు ఎస్.కె మున్వర్ సుల్తానా టి వెంకట్రావు ఎస్ కే మల్లికా ఎం పద్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఏ గౌస్ మాట్లాడుతూ సుందరయ్య నగర్‌లో మంచినీటి పైపు లైన్ నిర్మాణం చేపట్టి ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయి కనెక్షన్ ఇవ్వాలని ,కాలనీలో రోడ్లు ,సైడు కాలువలు ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. శాసనసభ్యులు మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావుకు సిపిఎం పట్టణ కమిటీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

ఇళ్ల మధ్య బ్రాందీ షాపులను ఎత్తివేయాలి

ప్రజాశక్తి -నెల్లూరు : మైపాడు రోడ్ లోని శ్రీనివాస్ నగర్‌లో ఏర్పాటుచేసిన బ్రాందీ షాపును ఎత్తివేయాలని స్థానిక మహిళలతో కలిసి 5వ డివిజన్ నాయకులు బ్రాందీ షాప్ ఎదుట ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి, నగర కార్యదర్శి షేక్ మస్తాన్‌బీ, కే పద్మ మాట్లాడుతూ ఇళ్ల మధ్య బ్రాందీ షాపులను ఏర్పాటు చేయడం ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. నిత్యం ప్రజలు, విద్యార్థులు, మహిళలు తిరిగే ప్రాంతాలలో బ్రాందీ షాపులను ఏర్పాటు చేసి ఆఫర్లు పెట్టి మద్యాన్ని అమ్మాలనుకోవడం సరైన చర్య కాదన్నారు. ఈ చర్యను వెంటనే ఆపే నివాసాల మధ్య ఉన్న బ్రాందీ షాపును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు, పోలీసులు శిబిరం వద్దకు వచ్చి స్థానిక మహిళలతో మీరు ఎక్కడి నుంచి వెళ్లిపోవాలి షాపునకు ప్రభుత్వం అనుమతిచ్చిం దన్నారు. వ్యాపారానికి ఇబ్బంది కలిగిస్తే కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని అధికారులు మహి ళల పట్ల వ్యవహరించడం శోచనీయమన్నారు. ఇక్కడ నుంచి షాపును ఎత్తివేసేందుకు సహకరించాలని స్థానిక మహిళలు, ఐద్వా నాయకులు అధికారులను కోరారు. లేని పక్షంలో షాపు గానే ఎత్తివేయకపోతే షాపు ఎక్కేసే వరకు ఆందోళన ఆపేది లేదని ప్రభుత్వానికి అధికారులకు హెచ్చరించారు. కార్యక్రమంనకు స్థానిక సిపిఎం నాయకులు మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో ఐద్వా నగర్ నాయకులు శివకుమారి, రెహనమ్మ, సిపిఎం శాఖా కార్యదర్శి చిరంజీవి, నగర కమిటీ సభ్యులు ఏమేలు, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి నరసింహ, స్థానిక మహిళలు ధనలక్ష్మి, రత్నమ్మ, లక్ష్మీ ప్రియా, ఆదిలక్ష్మి ,సంపూర్ణమ్మ, అరుణ హజరత్ మ్మా, రమీజమ్మ ,పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న ఐద్వా నాయకులు

27న సిపిఎం రూరల్ 4వ మహాసభ ఆహ్వాన సంఘం సభ

ప్రజాశక్తి-నెల్లూరు

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రూరల్4 వ మహాసభ జయప్రదం చేయాలని ఆకాంక్షిస్తూ జరుగు ఆహ్వాన సంఘం సభ 27వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు 17 డివిజన్ అపోలో సెంటర్లోని జక్కా వెంకయ్య భవనంలో నిర్వహించనున్నట్లు సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య తెలిపారు. ఈ ఆహ్వాన సంఘం ఏర్పాటు సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహన్ రావు, మాదాల వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. ఈ సభకు రూరల్ లోని పార్టీ రూరల్ కమిటీ సభ్యులు, పార్టీ శాఖ కార్యదర్శులు,పార్టీ సభ్యులు, ఆగ్జిలరీ సభ్యులు, ప్రజా సంఘాల నాయ కులు, కార్యకర్తలు, పార్టీ సానుభూతిపరులు, పార్టీ శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో హాజరయ్యేదానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల సంక్షేమంపై దృష్టి

ప్రజాశక్తి -నెల్లూరు : జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల సంక్షేమానికి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని రాష్ట్రంలో బాలల హక్కుల పరిరక్షణకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ బి.పద్మావతి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సంక్షేమ శాఖల అధికారులతో వసతి గృహాల సంక్షేమ అధికారులు, వార్డెన్లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2000 సంవత్సరంలో పిల్లల సంరక్షణ చట్టాన్ని ప్రభుత్వం అమల్లోకి తీసుకురావడం జరిగిందన్నారు. బాలల సంరక్షణ చట్టాలను క్షేత్రస్థాయిలో అమలుచేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో బాలల హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో పిల్లలు అనేక హింసలకు, మానసిక వేధింపులకు గురవుతున్నారన్నారు రాష్ట్రంలో సంక్షేమ వసతి గహాల్లో అధికారులు పిల్లలను ప్రత్యేక శ్రద్ధతో చూడాలన్నారు. సంక్షేమ వసతి గహాల్లో ఉండే పిల్లలకు పాఠశాలల్లో పాఠ్యాంశాలతో పాటు బాలల చట్టాలపై కూడా అవగాహన కల్పించాలన్నారు. .ఈ సమావేశంలో శ్రీనివాసులు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ప్రమీల, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ప్రసన్న, సంక్షేమ వసతి గృహాల అధికారులు హాస్టల్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

చేతులను శుభ్రం చేసుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి
మండలంలోని ప్రతి పాఠశాలలో హ్యాండ్ వాష్ పాయింట్స్ వద్ద కెమికల్ బాటిల్స్, సబ్బు ఉంచాలని ఎంఇఒ షేక్ మస్తాన్ వలీ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంగళరావు నగర్, మండల పరిషత్ వెంగళరావునగర్ ఉర్దూ పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి పాఠశాలలో అపార్ ఐడి జనరేషన్, డ్రా బాక్స్‌లో విద్యార్థులను సరైన ఆధారాలతో పూర్తి చేయాలని, సినిక మార్క్స్ ఎంట్రీ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. తదుపరి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పరిశీలిస్తూ ప్రతిరోజు మెనూ ప్రకారం రుచి శుచికరంగా భోజనం తయారు చేయాలని, విద్యార్థుల సంఖ్యను బట్టి పప్పు నూనెలు వాడాలని, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. అనంతరం ఉర్దూ పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి మధ్యాహ్న భోజనం రుచి చూసి పాఠశాల అన్ని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నూర్జహాన్, షకీలా, తదితరులు పాల్గొన్నారు.

కళాకారుడు సుదర్శన్‌కు సన్మానం



ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రపంచ కళాకారుల దినోత్సవం సందర్భంగా ఆర్‌టిసి కండక్టర్‌గా పనిచేస్తున్న సుదర్శన్ కళాకారుడిని సేవాసమితి ఆధ్వర్యంలో సేవాసమితి ఫౌండర్ మన్సూర్‌అలీ శుక్రవారం సుదర్శన్ నివాసగృహంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా పూలమాలలు శాలువాలతో సత్కరించి సుదర్శన్ కళలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌టిసి కండక్టర్‌గా పని చేస్తూనే చిత్రలేఖనంలో, సంగీతంలో ఈ ప్రాంతంలోని ప్రజల దృష్టిని ఆకర్షించిన సుదర్శన్ కళాకారుడిని సత్కరించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని ఈ సమాజంలో ప్రతికళాకారుడు సమాజం కోసమే పరితపిస్తారని నిద్రపోయేటప్పుడు మనిషి కలలు కనడం సహజం అని కానీ సమాజాన్ని నిద్రలో నుండి మేలుకొలిపే వారే కళాకారులని ఇలాంటి అవకాశం ప్రపంచ కళాకారుల దినోత్సవం సందర్భంగా తనకు దక్కినందుకు గర్వపడుతున్నానన్నారు. కళాకారులు అందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అవుల రోశయ్య యాదవ్, ప్రసాద్ రెడ్డి, సిహెచ్ సురేష్ యాదవ్, ఉపాధ్యాయులు సంజీవయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి : 25వ తేదీ నుండి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28వ తేదీ వరకు చేపట్టనున్న పశుగణన సంబంధించిన 21వ అఖిల భారత పశుగణన పోస్టర్‌ను ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి శుక్రవారం రాత్రి కావలి పట్టణంలోని ఎంఎల్‌ఎ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ పశు గణన విషయ సేకరణకు మీ ఇంటికి వచ్చే వారికి పశువుల సమగ్ర సమాచారం అందించాలని కోరారు. మన పశుసంపద తెలియడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పశుసంవర్ధక శాఖకు బడ్జెట్ కేటాయింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి కావలి రూరల్ మండల అధ్యక్షులు అవుల రామకృష్ణ, బొట్టగుంట హరిబాబు నాయుడు, డి.డి. ఎస్.ఎమ్.మల్లారెడ్డి, ఎ.డి. డాక్టర్ రసూల్, డాక్టర్ లక్ష్మీ తేజ, డాక్టర్.కమేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో ఎంఇఒ తనిఖీ



ప్రజాశక్తి-కావలి : మున్సిపల్ ప్రాథమిక పాఠశాల గిరిజన కాలనీని ఎం.ఇ.ఒ. బండి గోవిందయ్య శుక్రవారం విజిట్ చేశారు. స్కూలుకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం ఇంకా పెంచాలని, అలాగే టాయిలెట్స్ ప్రతిరోజు విజిట్ చేసి, టిఎంఎఫ్‌లో ఇన్‌స్పెక్షన్ ఫామ్ కచ్చితంగా భర్తీ చేయాలని, అలాగే ఫేజ్ 1 మార్క్స్ ఎంట్రీ చేయాలని, అపార్ ఐడి గురించి వివరించారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో సామర్థ్యాలు ఇంకా మెరుగు పరచాలని 14వ తేదీ జరిగిన పిటిఎమ్ మీటింగ్ కచ్చితంగా నిర్వహించి, ముఖ్యంగా తల్లులను ఎక్కువ మందిని ఇన్వాల్వ్ చేయాలని, తగు సూచనలు ఇచ్చారు.

విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-కోవూరు : ప్రముఖ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అనుబంధ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఇ.సి.ఇ. విద్యార్థి ఆదినారాయణ కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో 20వ తేదీన జరిగిన సౌత్ జోన్ జాతీయస్థాయి ఆర్చరీ పోటీలలో ప్రథమస్థానంలో నిలిచి, బంగారు పతకం సాధించారు. తమ కళాశాల గౌరవ ప్రతిష్ఠలను ఇనుమడింప చేసినట్టు కళాశాల కార్యదర్శి ఎన్.సుధాకర్ రెడ్డి శుక్రవారం కళాశాల ఆవరణంలో జరిగిన ఒక అభినందన కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల కోశాధికారి వై.విజయశంకర్ రెడ్డి మాట్లాడుతూ సౌత్‌జోన్ పోటీలో విజేతలుగా నిలిచిన ఈ విద్యార్థి డిసెంబర్‌లో ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరగనున్న అఖిల భారత స్థాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల పి.డి. ఆకోలే మమూర్ మాట్లాడుతూ ఆర్చరీ ఒక అరుదైన క్రీడ అని, ఆర్చరీ వల్ల కంటి చూపు, ఏకాగ్రత, మెదడుకు చురుకుదనం పెంపొందించబడుతుందని కొనియాడారు. తమ కళాశాల క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యతకు తమ విద్యార్థులు సాధిస్తున్న అనేక క్రీడ విజయాలు నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమ పాలిటెక్నిక్ కళాశాల పలు విభాగాధిపతులు విద్యార్థిని అభినందించారు.

కబడ్డీ పోటీల్లో విద్యార్థులు

ప్రజాశక్తి-కందుకూరు : ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో అక్టోబర్ 24వ తేదీన జరిగిన అంతర్ కళాశాల కబడ్డీ పోటీలలో కందుకూరు శ్రీ వివేకా డిగ్రీ కళాశాల విద్యార్థులు వై.వెంకట నవీన్, పి మహేష్ అద్భుతమైన ప్రదర్శన కనపరచారు. 30వ తేదీ నుంచి ఎస్‌ఆర్‌ఎం యూనివర్శిటీ తమిళనాడులో జరుగు అంతర్ విశ్వవిద్యాలయాల కబడ్డీ పోటీలలో ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం తరపున శ్రీ వివేకా డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొనటం జరుగుతుందని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ తెలియజేశారు. ఇలాంటి అద్భుతమైన ప్రదర్శన కనపరచిన విద్యార్థిని, విద్యార్థులను బిఆర్ అక్షర్ ఫర్ దిల్లా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ జి.బాల భాస్కరరావు, వి. నరేంద్ర బాబు, కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, ఫిజికల్ డైరెక్టర్ వేణుగోపాలరెడ్డి, కళాశాల ఇన్‌ఛార్జి శ్రీనివాసులు, వెంకట్రావు, తదితర అధ్యాపకులు అభినందించారు.

ఘనంగా గంధ మహోత్సవం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని వందరూగుంట ప్రాంతంలో వెలసి ఉన్న హజ్రత్ ఏ ఖాదరియ దర్గా వద్ద గార్బ షరీఫ్ గంధ మహోత్సవం సందర్భంగా ఎంతో భక్తి శ్రద్ధలతో మసీదు నిర్వహించారు. ఆత్మకూరు వ్యవస్థాపకులు సయ్యద్ యూసుఫ్ ఖాదరి వారి ఇంట్లో గురువారం రాత్రి సొందల్ ముబారక్ కార్యక్రమం నిర్వహించి గంధ కలశం నిర్వహించారు దర్గా వద్దకు వాయిద్యాలతో మేళతాళాలతో బాణాసంచా వెలుగుల మధ్య దర్గా వద్దకు చేరుకున్నారు. ఊరేగింపుగా తెచ్చిన గంధ కలశాన్ని నిషాని జెండా వద్ద ఉంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు గంధాన్ని పంచారు. ఉదయగిరి ఆస్థానం చెందిన ఆధ్యాత్మిక గురువు అబుల్ ఫతాహ్ అహ్మద్ బాషా ఖలీఫ్ ఖాదరి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం దర్గా వద్ద భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాత్రి గంధ మహోత్సవానికి జిల్లా నలుమూలల నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా భారీగా భక్తులు హాజరయ్యారు. ఈ గంధ మహోత్సవం కార్యక్రమాన్ని సయ్యద్ యూసుఫ్ ఖాదరి వారి వంశస్థులు, సన్నిహితులు మిత్రులు ఘనంగా ఏర్పాట్లు పర్యవేక్షించారు.

విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-కలిగిరి : మండల కేంద్రంలోని కొత్తూరులో సీతా లక్ష్మణ హనుమాన్ సమేత శ్రీ కోదండ రామస్వామి వారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని, స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆ గ్రామ ప్రజలు సమస్యలను తెలియజేయగా అన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తానని తెలిపారు. మండల టిడిపి కన్వీనర్ బుజం కృష్ణారెడ్డి, నాయకులు, కాకర్ల సునీల్, జెడ్‌పిటిసి పాలూరి మాల్యాద్రి రెడ్డి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో టిడిపి సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా దివంగత నేత నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రేణులకు దిశా నిర్దేశం ఎమ్మెల్యే చేశారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుంచి సభ్యత నమోదు ప్రారంభమవుతుందని పార్టీ బలోపేతానికి ఈ సభ్యత్వ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, కంద్రా మాల్యాద్రి, పార్టీ నాయకులు షేక్ రఫీ, చిలకపాటి మధుబాబు, మరియు పట్టణ గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక చంద్రబాబు నాటకం



ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ మంత్రి కాకాణి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : ఉచిత ఇసుక పేరుతో చంద్రబాబునాయుడు రోజుకో నాటకం ఆడుతున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం ఆపార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను ముట్టడించారు. తొలుత విఆర్‌సి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, అక్కడ నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజలు ఉచిత ఇసుక ఇవ్వాలని, నిర్మాణ రంగాన్ని కాపాడాలని అంటూ పెద్ద ఎత్తున నినదించారు. అనంతరం అక్కడ జరిగిన సభలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చంద్రబాబునాయుడు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. ఉచిత ఇసుక విషయంలో రోజుకో ప్రకటన చేస్తున్నారన్నారు. వైసిపి ఆందోళన చేసిన తరువాత రకరకాల వేషాలు వస్తున్నారని విమర్శించారు. జిల్లా వ్యాప్తంగా టిడిపి నేతలు, కార్యకర్తల చేతిలో ఇసుక రీచ్‌లున్నాయన్నారు. ప్రజలు ఎవరూ ట్రాక్టర్ తీసుకెళ్లి ఇసుక తీసుకువెళ్లే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ఎవరు ట్రాక్టర్లు పెట్టాలో టిడిపి నేతలు చెబుతున్నారని, అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వంలో ఇసుక విధానం బాగా లేదని, భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తాను అధికారంలోకి వస్తే ఇబ్బందులు తీర్చుతానని ఆరోజు చంద్రబాబు నాయుడు చెప్పిన మాటలు మరిచిపోయారన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఉచిత ఇసుక ఇస్తానని చెప్పి, ప్రచారం చేసుకున్నారన్నారు. ఇసుక పాలసీ అందుబాటులోకి వచ్చిన తరువాత సీనరీస్, జిఎస్‌టి కట్టాలని చెప్పారన్నారు. టెండర్లు పిలుస్తామని, డ్రెడ్జింగ్ పేరుతో మోసం చేశారన్నారు. గత ప్రభుత్వం కన్నా ఐదు రేట్లు ఇసుక ధరలు పెంచారని తెలిపారు. అనంతరం జెసి కార్తిక్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి పి. చంద్రశేఖర్‌రెడ్డి, మేరిగ మురళి, జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, మాజీ ఎంఎల్‌ఎలు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, సంజీవయ్య, రాంరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మేకపాటి విక్రమ్‌రెడ్డి, బుర్ర మధుసూధన్ యాదవ్, నాయకులు మేకపాటి రాజారెడ్డి, ఆనం విజయకుమార్‌రెడ్డి, ఖలీల్ అహ్మద్, కొండ్రెడ్డి రంగారెడ్డి, ఏసునాయుడు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ జూడో క్లస్టర్ క్రీడల్లో జిల్లా పోలీసుల సత్తా..



ప్రజాశక్తి-నెల్లూరు : అస్సాం పోలీస్ అధ్వర్యంలో అస్సాంలోని గౌహతిలో 9 వ ఆల్ ఇండియా పోలీస్ జుడో క్లస్టర్ గేమ్స్-2024 ను దేశవ్యాప్తంగా పోలీసులకు నిర్వహించారు. ఈ పోటీలలో జూడో క్లస్టర్ ఆల్ ఇండియా పోలీస్ గేమ్స్ లో గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ పతకాలు సాధించి నెల్లూరు పోలీసుల సత్తా చాటారు. శుక్రవారం ఎస్‌పి కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ క్రీడల్లో పాల్గొని మొదటి బహుమతి పొందిన చరణ్ తేజ, రెండవ బహుమతి పొందిన రాజశేఖర్, మూడవ బహుమతి పొందిన శ్రావణి లను ఎస్‌పి జి.కృష్ణ కాంత్ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఈ క్రీడల్లో రాష్ట్రానికి 9 పతకాలు రాగా అందులో జిల్లా పోలీసులు మూడు పతకాలు కైవసం చేసుకోవడం సంతోషకరమన్నారు. ఈ క్రీడల్లో బహుమతులు పొందిన ఏఆర్ హెచ్ సి -1727 కె.మురళిధర్ కుమారుడు ఏ ఆర్ పి సి-2083 కె.చరణ్ తేజ పెన్ కాక్ సిలాట్ విభాగంలో మొదటి స్థానం సాధించగా వారి కి గోల్డ్ మెడల్, సర్టిఫికెట్, రూ.3లక్షలు నగదు, మూడు ఇంక్రిమెంట్స్ అందజేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రైతు మస్తాన్ రెడ్డి కుమారుడు హెడ్ కానిస్టేబుల్-819, ఎం. రాజశేఖర్ పెన్ కాక్ సిలాట్ విభాగంలో రెండవ స్థానం సాధించగా వారికి సిల్వర్ మెడల్, సర్టిఫికెట్ రూ.2 లక్షలు నగదు, రెండు ఇంక్రిమెంట్స్ అందజేశారు. కావలిలో వీఆర్‌ఏ తిరుపతి కుమార్తె ఏ ఆర్ మహిళా కానిస్టేబుల్ -564, శ్రావణి కరాటేలో తృతీయ బహుమతి సాధించారు. ఆమెకు బ్రాంజ్ మెడల్, సర్టిఫికెట్ లక్ష రూపాయలు నగదు, ఒక ఇంక్రిమెంట్ అందజేశారు. ఈ క్రీడాకారులు మరింత శిక్షణ పొంది తదుపరి నిర్వహించే క్రీడలలో పాల్గొని మరిన్ని పతకాలు సాధించాలని జిల్లా పేరు ప్రతిష్టను మరింత పెంచాలని ఆకాంక్షించారు.

అటవీ బేస్ క్యాంప్ సిబ్బందిపై ఎలుగుబంటు దాడి



వైద్యం చేస్తున్న డాక్టర్

ప్రజాశక్తి-మర్రిపాడు
మండలంలోని కదిరినాయుడుపల్లి అటవీ ప్రాంతంలో బేస్ క్యాంప్ సిబ్బందిపై రెండు ఎలుగుబంట్లు దాడి చేశాయి. అటవీ డిప్యూటీ రేంజి అధికారి రాగయ్య బేస్ క్యాంప్ సిబ్బందితో కలసి అడవిలోనికి వెళ్తుండగా రెండు ఎలుగుబంట్లు ఎదురుగా వచ్చి దాడికి దిగాయని అందరూ ఒక్కరిగా గట్టిగా కేకలు వేయడంతో అక్కడి నుండి పారిపోయాయని ఆయన తెలిపారు. ఈ దాడిలో బేస్ క్యాంప్ సిబ్బంది రోశయ్య కుడిచేతికి తీవ్ర గాయమైంది. ఫారెస్ట్ అధికారులు ప్రాణాలతో బయటపడ్డారు. బాధితుడిని వెంటనే మర్రిపాడు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎటువంటి ఆందోళనకు గురికావొద్దని, ఎలుగుబంట్లు సమీప గ్రామాల్లోకి రాకుండా చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ఎలుగుబంట్లు దాడి విషయాన్ని పైఅధికారులకు తెలియజేశామన్నారు. బేస్ క్యాంప్ సిబ్బంది తక్కువ వేతనంతో ప్రాణాలకు తెగించి వన్య ప్రాణులను, వృక్ష సంపదను కాపాడుతున్నారు. ప్రభుత్వం గాయపడ్డ వ్యక్తికి ఆర్థికసాయం అందించాలని కోరారు. బాధితుడి వెంట డిఆర్‌ఒ రవీంద్ర, బీట్ ఆఫీసర్, సిబ్బంది ఉన్నారు.

ఎల్‌ఐసి ఏజెంట్ల కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన ఎల్‌ఐసి ఏజెంట్ల కార్యవర్గం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఆత్మకూరు ఎల్‌ఐసి ఏజెంట్ల నూతన ఎల్‌ఐసి భవనంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించి, నూతన కార్యవర్గాన్ని అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా షేక్ ఖాజావలీ, అధ్యక్షులుగా పి.శ్రీనివాసులు, జనరల్ సెక్రటరీగా ఎం.శ్రీనివాసులు రెడ్డి, ట్రెజరీగా కె.ఓబుల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా కంచర్ల శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీగా చెరుకూరు చిన్న మస్తానయ్య, జాయింట్ సెక్రటరీగా ఎన్.శ్రీనివాసులు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కంచర్ల శ్రీధర్ నాయుడులను ఎల్‌ఐసి ఆఫీసులో శ్రీధర్ రెడ్డి, వీరస్వామి, షణ్ముగం, సమక్షంలో కార్యక్రమాన్ని జయప్రదం నిర్వహించారు.

మాజీ ఎంఎల్‌ఎ రామిరెడ్డి పరామర్శ



ప్రజాశక్తి-కావలి
కావలి రూరల్ మండలం సర్వాయిపాలెం పంచాయతీ సర్పంచ్ ఇస్సారపు యానాది అనారోగ్యం కారణంగా ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కావలి నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జ్, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో రూరల్ మండల వైసిపి నాయకులు, మాజీ సర్పంచ్ మధు, మాజీ ఎ.ఎం.సి. డైరెక్టర్ తుల్లూరు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత



ప్రజాశక్తి-కావలి : ముందస్తు ఆర్థికసాయం (లెటర్ ఆఫ్ క్రెడిట్) కింద ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన రూ.2,17,200 చెక్కును కావలి ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కావలి మున్సిపాలిటీ పరిధిలోని చౌదరిపాలెంకు చెందిన వృద్ధురాలు గొంది రామ లక్ష్మమ్మ గత రెండు సంవత్సరాల నుండి మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్నారు. దాంతో కావలి ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డిని బాధిత కుటుంబ సభ్యులు కలిసి, మోకాళ్ళ మార్పిడి చికిత్సకు ముందస్తుగా ఆర్థికసాయం (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఇప్పించాల్సిందిగా కోరారు. స్పందించిన ఎంఎల్‌ఎ వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధికి వారి వివరాలు పంపి శస్త్ర చికిత్సకు అవసరమైన చెక్కును వారికి అందేలా చేశారు. నియోజకవర్గ ప్రజల బాగోగులు చూసుకుంటున్న కావలి ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డికి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన కుటుంబ పెద్దగా అండగా ఉంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

'ఎస్ఎస్ గ్రాండ్'లో తనిఖీలు



పరిశీలిస్తున్న కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం
ఎస్ ఎస్ గ్రాండ్ హోటల్‌లో నిల్వ ఉన్న ఆహార పదార్థాలు ఉన్నాయన్న సమాచారంతో కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి హోటల్లో తనిఖీలు నిర్వహించారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని జొన్నవాడ సెంటర్‌లో ఎస్ఎస్ గ్రాండ్ హోటల్‌లో ఫ్రిడ్జ్‌లో ఉన్న చపాతీలు, రైస్, మాంసం కస్టమర్లకు సప్లై చేస్తున్నారని సమాచారం అందుకున్న నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా నిల్వ ఉన్న ఆహార పదార్థాలను గమనించిన ఆయన వాటిని స్వాధీన పరచుకుని హోటల్ యజమాని శ్రీనివాసులపై సీరియస్ అయ్యారు. అనంతరం వంటగదిని పరిశీలించగా శాకాహార మాంసాహార ఆహార పదార్థాలు ఒకే చోట ఉంచుతూ పరిశుభ్రత విషయంలో హోటల్ యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. హోటల్ యాజమాన్యం నిర్లక్ష్యం వహించినందుకు జరిమానా విధిస్తూ త్వరలోనే ఫుడ్ సేఫ్టీ అధికారులతో మరొకసారి సోదాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

పిహెచ్‌సిలో ఆర్‌డిఒ తనిఖీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
మున్సిపల్ పరిధిలోని అర్బన్ పిహెచ్‌సిని శుక్రవారం ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి ద్వారా అందిస్తున్న సేవలను గురించి డాక్టర్ అస్మాను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ల్యాబ్‌తో పాటు ఆసుపత్రిని పరిశీలించి సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా అర్బన్ పిహెచ్‌సిలో జరుగుతున్న సమావేశంలో పాల్గొన్న ఆశాల, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలతో మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పౌష్టికాహార వివరాలను, మిగిలిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మోడల్ అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటుకు సూచనలు ఇవ్వాలన్నారు. అందరం సమిష్టిగా కష్టపడి ప్రజలకు అవసరమైన సేవలు అందించాలని, పనితీరుతో మరింత మెరుగ్గా సేవలు చేయాలన్నారు. అనంతరం అరుంధతీయవాడ సచివాలయాన్ని తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. ఆమెవెంట సూపర్‌వైజర్ సుధాకర్ సిబ్బంది ఉన్నారు.



షాపులు ఏర్పాటు చేసే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

షాపుల యజమానులకు సూచనలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట
మండల పరిధిలో దీపావళి సందర్భంగా ఏర్పాటు చేయబోయే, టపాసుల అంగడి ప్రదేశాన్ని, షాపు పెట్టబోయే యజమానులతో సిఐ వేమారెడ్డి పలు సూచనలు, జాగ్రత్తలు సూచించారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా బాధ్యత వహించాలని, ఎంఆర్‌పి రేట్లకే విక్రయం జరపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టపాసులు నిర్వాహకులు, సంగం, ఎఎస్‌పేటకు సంబంధించిన పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులపై అవగాహన



మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు
మండలంలోని రామానాయుడుపల్లిలో వాతావరణ ఆధారిత పంటల యాజమాన్యంపై రైతులకు అవగాన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివనారాయణ పాల్గొని మాట్లాడుతూ రైతులు అతి తక్కువ వర్షపాతంతో నల్ల రేగడి నేలల్లో జొన్న, మినుము, పచ్చిశెనగ, ఆముదం, ఆవాలు, ధనియాలు పంటలు ఎర్ర నేలల్లో పెసర, పొద్దు తిరుగుడు సాగు చేసుకోవచ్చన్నారు. బోరుబావి కింద ఆరుతడి పంటలైన వేరుశనగ, ప్రతి, ప్రొద్దుతిరుగుడు, పెసర వంటి పంటలను రబి సీజన్‌లో సాగు చేసుకుని తక్కువ ఖర్చుతో మేలైన దిగుబడులు సాధించాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఉదయగిరి ఎడిఎ చెన్నారెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఎస్.రామమోహన్, విఎఎ మల్లిక, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : రైతులకు సమగ్ర సమతుల్యత వ్యవసాయ యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ పరిశోధన సీనియర్ శాస్త్ర వేత్త శ్రీ లక్ష్మి గ్రామ వ్యవసాయ సహాయకులకు సూచించారు. శుక్రవారం కోవూరులోని సబ్ డివిజన్ వ్యవసాయ కార్యాలయంలో జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రబీ సీజన్‌లో అనుకూలమైన ఆర్ఎన్ఆర్ 1508 వరి వంగడాలను నవంబర్ 15 తర్వాత వరి నార్లు పోసుకొనే విధంగా రైతులకు సూచించాలన్నారు. పురుగు మందు అవశేషాలు తగ్గించి సాగు చెయ్యాలని తెలిపారు. దానివల్ల కేన్సర్, బారినపడకుండా ఉంటారన్నారు. జిల్లా వనరులు కేంద్ర సహాయ సంచాలకులు లక్ష్మి మాదవి మాట్లాడుతూ వరిలో నీటి యాజమాన్య ప్రాముఖ్యతను వివరించి తెగుళ్ళు, సోకినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. కోవూరు సహాయ సంచాలకులు సుజాత మాట్లాడుతూ బీజామృతంను అన్ని పంటలకు విత్తనశుద్ధి చెయ్యాలన్నారు. 5లీటర్లు గోమూత్రంలో 5కేజీలు ఆవు పేడ గుప్పెడు పుట్ట మట్టి, 50గ్రాములు సున్నములో 20లీటర్లు నీటిలో కలిపి తయారు చేసుకొని 24గంటలు తర్వాత 50కిలోలు విత్తనాలుపై చల్లి నీడలో అరపెట్టి శుద్ధి చేసిన తర్వాత విత్తనాలను నీటిలో నానపెట్టి మొలకలు కట్టుకోవచ్చని తెలిపారు. దానివల్ల వ్యాపించే తెగుళ్లకు ఆనకట్ట వేయొచ్చాన్నారు. మొలకలు శాతము కూడా సంపూర్ణంగా వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎపి సిఎన్ఎఫ్‌లు శ్రీకాంత్, ఎ.శాంతి, కవిత,తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌ఐతో మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

ఆటోలు సీరియల్ ప్రకారం నడపాలి

ప్రజాశక్తి-ఉదయగిరి
ఉదయగిరిలోని ఆటోలు సీరియల్ ప్రకారం నడపాలని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం స్థానిక సిఐటియు ఆధ్వర్యంలో ఎస్ఐ -2 శ్రీనివాసులకు వినతితో విన్నవించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ పట్టణంలో సిఐటియుతో పాటు ఎఐటియుసి యూనియన్ ఉన్నాయని వారు నిబంధనల ప్రకారం ఆటోలు సీరియల్‌గా నడపకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయని దాంతో వారిమధ్య గొడవలకు దారితిస్తుందన్నారు. అందులో భాగంగా పోలీసుల దృష్టికి తీసుకువచ్చామని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు గడ్డం నాగేశ్వరావు, కాకు వెంకటయ్య, ఫర్దీన్ బాషా, నాయబ్ పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-వరికుంటపాడు
స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం శనివారం జరగనున్నట్లు ఎంపిడిఒ వేణుగోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతిఒక్క అధికారి, ప్రజా ప్రతినిధులు అందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

'మలిశెట్టి'కి ఎంఎల్‌ఎ పరామర్శ



ప్రజాశక్తి-కావలి
టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లును కావలి ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆరోగ్యం సరిగా లేక విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను ఎంఎల్ఎ పరామర్శించి, వైద్యుల సూచనలు పాటించి త్వరగా కోలుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఉప్పుటూరి బాలగురుస్వామి, మాజీ కౌన్సిలర్ మలిశెట్టి విజయలక్ష్మి, పోతుగంటి శ్రీకాంత్, పెనుబాపల వెంకటేశ్వర్లు, పులి రమేష్, స్థానిక వార్డు నాయకులు, తదితరులు పాల్గొన్నారు. త్వరగా కోలుకోవాలని కోరారు.



కేంద్రంలో పరిశీలిస్తున్న దృశ్యం

కృషి విజ్ఞాన కేంద్రంలో సందర్శన

ప్రజాశక్తి-ఉదయగిరి
జిల్లా కృషి విజ్ఞాన కేంద్రంలో ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ జి.శివన్నారాయణ అకస్మికగా సందర్శించారు. ఈ సందర్భంగా శుక్రవారం కెవికెలో కొని వివిధ ప్రదర్శన క్షేత్రాల వివరాలను కెవికె సమన్వయకర్త డాక్టర్ శివజ్యోతి వివరించారు. అలాగే ఇటీవల కురిసిన వర్షాలకు ముంపునకు గురైన పంటలను నష్టపోకుండా శాస్త్రవేత్తలు ఎప్పటికపుడు నివారణ చర్యలు తెలియజేయాలని ఆదేశించారు. అలాగే వివిధ విభాగాల శాస్త్రవేత్తలు చేపట్టిన క్షేత్ర పరిశీలనలు ప్రథమ శ్రేణి ప్రదర్శనల పురోగతి వివరాలను తెలుసుకున్నారు. దత్తత గ్రామాల వివరాలను అందులో జరుగుతున్న కార్యక్రమాలను గురించి విశ్లేషించారు. ముందుగా విద్యార్థులతో రావెప్ కార్యక్రమం గురించి కార్యక్రమాల పురోగతిని అడిగి వారితో చర్చించి ఆర్య పథకంలో లబ్ధి పొందిన ఎంట్రెప్రేంయూర్ యూనిట్‌ను సందర్శించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ జి.లలిత శివజ్యోతి, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కదిరి మోహన్, విస్తరణ విభాగ శాస్త్రవేత్త డాక్టర్ లోకేష్ బాబూ, సేద్య విభాగం డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, గృహ విజ్ఞాన విభాగం డాక్టర్ ఆర్ సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.